# నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT

## మంచిర్యాల
## కుమ్రం భీం ఆసిఫాబాద్

బుధవారం 15 నవంబర్ 2023 | MANCHERIAL KUMURAM BHEEM ASIFABAD | పేజీలు PAGES : 12

WEDNESDAY, NOVEMBER 15, 2023




గులాబీల జెండలే రామక్క : రామకృష్ణాపూర్ : యువ ఆత్మీయ సమ్మేళనంలో డ్యాన్స్ చేస్తున్న చెన్నూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బాల్క సుమన్, పార్లమెంట్ సభ్యుడు వెంకటేశ్ నేతకాని

పలుకరించి.. అభ్యర్థించి : హాజీపూర్ మండలం ధర్మారంలో ఓట్లు అడుగుతున్న ఎమ్మెల్యే దివాకర్ రావు







కదిలింది దళం.. : కాసిపేట మండలం ముత్యంపల్లిలో ఎమ్మెల్యే అభ్యర్థి చిన్నయ్యకు స్వాగతం పలుకుతున్న ప్రజలు

'కలిసి' కట్టుగా : వాంకిడి మండలం సవాతిలో ఎమ్మెల్యే అభ్యర్థి కోవ లక్ష్మి



అవ్వా మంచిగున్నవా : దహెగాం మండలం ఐనంలో వృద్ధురాలిని ఆప్యాయంగా పలుకరిస్తున్న సిర్పూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోనేరు కోనప్ప

# గులాబీ సైన్యం.. గెలుపే ధ్యేయం

రామకృష్ణాపూర్ : యువ ఆత్మీయ సమ్మేళనంలో విప్ సుమన్‌ను ఎత్తుకున్న ఎంపీ వెంకటేశ్ నేతకాని, యువకుడు

## నియోజకవర్గాల్లో జోరుగా బీఆర్ఎస్ ప్రచారం

- సభలు, సమావేశాలు, రోడ్‌షోలతో అభ్యర్థులు బిజీ
- అడుగడుగునా ప్రజల బ్రహ్మరథం
- పదేళ్ల ప్రగతి, మ్యానిఫెస్టో గురించి వివరిస్తూ ఓట్లు అభ్యర్థిస్తున్న శ్రేణులు

**ఎన్నికలు సమీపిస్తున్న** నేపథ్యంలో బీఆర్ఎస్ ప్రచారం ఊపందుకున్నది. అభ్యర్థులు సభలు, సమావేశాలు, రోడ్‌షోలతో బిజీగా మారగా, గులాబీ సైన్యం మాత్రం గెలుపే ధ్యేయంగా ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థిస్తున్నది. ఏ ఊరికెళ్లినా ప్రజలు బ్రహ్మరథం పడుతుండగా, గెలుపు ధీమా వ్యక్తమవుతున్నది. మంగళవారం ఆసిఫాబాద్, సిర్పూర్, మంచిర్యాల, బెల్లంపల్లి, చెన్నూర్ నియోజకవర్గాల్లో అభ్యర్థులు కోవ లక్ష్మి, కోనేరు కోనప్ప, నడిపెల్లి దివాకర్‌రావు, దుర్గం చిన్నయ్య, బాల్క సుమన్ పర్యటించగా, అనూహ్య స్పందన వచ్చింది. ప్రభుత్వం పదేళ్లలో సాధించిన ప్రగతిని, మ్యానిఫెస్టో గురించి వివరించి ఓట్లు అభ్యర్థించగా, ఆయా వర్గాల నుంచి స్వచ్ఛందంగా మద్దతు లభించింది.

-12లో..



# ఆమెకు అందలం

మహిళల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు

- ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 22.21 లక్షల ఓటర్లు
- పురుషుల కంటే మహిళా ఓటర్లే అధికం

**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం** అతివల సంక్షేమానికి అత్యద్భుత పథకాలను ప్రవేశపెట్టింది. ఆకాశంలో సగం, అవనిలో సగం అంటున్న మహిళలకు అన్నీతానై నిలిచింది. కేసీఆర్ కిట్టు, కల్యాణలక్ష్మి/షాదీ ముబారక్, ఆసరా పింఛన్, రుణాలు, ఆరోగ్య లక్ష్మి, ఆరోగ్య మహిళ వంటి స్కీములు ప్రవేశపెట్టి మహిళల ఆదరణ పొందింది. స్వయం సహాయక సంఘాల ద్వారా రుణాలు అందిస్తూ ఆర్థికంగా ఎదగడానికి తోడ్పాటును అందించింది. రాజకీయంగా రాణించడానికి స్థానిక సంస్థల ఎన్నికల్లో 50 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తూ అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నది. తాజాగా సీఎం కేసీఆర్ ప్రకటించిన మ్యానిఫెస్టోలో కూడా ప్రతి పేద మహిళకు ప్రతినెలా రూ.2,500 ఇవ్వాలని నిర్ణయించారు. సోమవారం ఎన్నికల సంఘం విడుదల చేసిన ఓటర్ల జాబితాలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో మహిళా ఓటర్లే అధికంగా ఉండగా.. వీరే గెలుపోటముల్లో కీలకంగా మారనున్నారు. కాగా.. బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలకు నారీమణులు జై కొడుతుండడం కొసమెరుపు. **- మంచిర్యాల, నవంబర్ 14(నమస్తే తెలంగాణ ప్రతినిధి)**

..2లో




# 'ఆసరా' అందించిన దేవుడికి దండాలు

సీఎం కేసీఆర్ ఫ్లెక్సీకి మొక్కుతున్న వృద్ధులు

**బీఆర్ఎస్ ప్రచారానికి** పల్లె ప్రజలు బ్రహ్మరథం పడుతూ.. అపూర్వ స్వాగతం పలుకుతున్నా రనడానికి ఈ ఫొటోనే చక్కని ఉదాహరణ. మంచిర్యాల జిల్లా తాండూర్ మండలం రేచిని గ్రామానికి ప్రచారం కోసం వచ్చిన ఓ వాహనంపై సీఎం కేసీఆర్ ఫ్లెక్సీ కనిపించగా, ఇద్దరు వృద్ధులు సిర్రం బాలక్క, పెద్ద లస్మక్క.. అక్కడికి చేరుకొని.. ఆత్మీయంగా చూస్తూ తమ అభిమానాన్ని చాటుకున్నారు. ''మాకు పింఛన్ ఇచ్చి ఆదుకుంటున్న దేవుడు సీఎం కేసీఆర్. మా ఇంటి పెద్ద కొడుకు లెక్క. ఆయన సల్లంగుండాలె. బతికున్నంత కాలం తలుసుకుంటం. ఓటేసి మళ్లోసారి గెలిపించుకుంటం'' అంటూ సీఎం ఫ్లెక్సీకి చేతులెత్తి దండం పెట్టారు. **- తాండూర్, నవంబర్ 14**